# అభివృద్ధి కావాలంటే.. కారు గుర్తుకు ఓటేయండి

## ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి.. డివిజన్లలో ముమ్మరంగా ప్రచారం

మల్లాపూర్, నవంబర్ 15 : బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ ఎక్స్‌టెన్షన్, తిరుమలనగర్, వెంకటేశ్వరనగర్, హెచ్‌బీకాలనీ ఫేస్–1లలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిలు కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కర పత్రాలను అందజేస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రధాన రహదారుల్లో పాదయాత్ర చేస్తూ ప్రతి ఒక్కరికి చిరునవ్వుతో చేతిలెత్తి నమస్కరిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం కూరగాయల మార్కెట్ వద్ద కొనుగోలు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాగా..తిరుమలనగర్‌లోని జైపాల్‌నాయుడు.. తన నివాసంలో బండారి లక్ష్మారెడ్డి చిత్ర పటానికి అలంకరణ చేసి ఇంటిపై ఫ్లెక్సీని ఏర్పాటు చేసుకొని తన అభిమానాన్ని చాటుకునాన్నాడు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, బోదాసు రవి, కరుణాకర్‌మేరు, నవీన్‌గౌడ్, జంపాల్‌రెడ్డి, రమేశ్, మల్లేశ్‌గౌడ్, మహిళా నాయకురాళ్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

*విశ్వ బ్రాహ్మణ సంఘం మద్దతు..*

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ మంగపురంలోని విశ్వ బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్ముర్రెడ్డికి తమ పూర్తి మద్దతు ఇస్తున్నామని కాప్రా సర్కిల్ సంఘం పెద్దలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరికి సుపరిచితుడైన బండారి లక్ష్మారెడ్డి పేద మధ్య తరగతి కుటుంబాలను ఆపదలో ఆదుకుంటూ సేవలు చేస్తున్నారని అలాంటి వ్యక్తిని గెలిపించుకొని మరిన్ని సేవలు పొందుతామని అన్నారు. విశ్వకర్మ దేవాలయం కోసం స్థలం కేటాయించి భవనం నిర్మించాలని కోరారు. తాను ఎమ్మెల్యే అయిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానన్నారు.



మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలో కూరగాయలు కొంటూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

*మంగళ హారతులతో స్వాగతం..*

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి కాలనీవాసులు, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ముందుగా సుబాష్‌నగర్‌లోని శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కర పత్రాలను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



మల్లాపూర్ డివిజన్‌లో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

## ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచారం..



ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో బుధవారం మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డిలతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో కాసం మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, నాయకులు బేతాల బాల్‌రాజు, శోభారాణి, బాల్‌నర్సింహా, మురళీపంతులు, కందాడి సుదర్శన్‌రెడ్డి, రహీం, సురేందర్‌రావు, గోలి శ్రీనివాస్, శంకర్, యాకయ్య, మొగులయ్య, మల్కా రమాదేవి, సజ్జ రామతులసీ, దుర్గ పాల్గొన్నారు. *– చర్లపల్లి, నవంబర్ 15*



మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్



ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కాప్రా డివిజన్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ.. కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, తదితరులు

# బండారికి పెరుగుతున్న మద్దతు..

రామంతాపూర్, నవంబర్ 15 : ఉప్పల్, చిలుకానగర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించి.. ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించారు. అత్యధిక మెజార్టీతో బండారిని గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సంఘం అధ్యక్షుడు గొరిగె ఎల్లయ్య, తెలంగాణ వైస్ ప్రసిడెంట్ గొరిగె రమేశ్, మాజీ కార్పొరేటర్ గోపు సదానంద్, మేకల భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్,ఆలయ అధ్యక్షుడు బాలకృష్ణ, ఉపాధ్యక్షులు హమాలి శ్రీనివాస్, రఘు, గొరిగె ఐలేశ్, కొండ్ర హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

- ఉప్పల్ ఆదర్శనగర్ కాలనీ వాసులు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ..ఆదర్శనగర్‌లో ప్రధాన సమస్యలైన హైటెన్షన్ వైర్లు,వైకుంఠధామం నిర్మిస్తామన్నారు.
- హబ్సిగూడ డివిజన్ మహేశ్వరీ నగర్‌లో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు ఠాకూర్ సింగ్ అధ్వర్యంలో సభ్యులు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించారు. అభివృద్ధిలో తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టిన కేసీఆర్‌కు మద్దతు తెలిపాలని సీనియర్ సిటిజన్స్‌కు బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



కురుమ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న బండారి లక్ష్మారెడ్డి



హబ్సిగూడ సీనియర్ సిటిజన్స్ సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌కు చెందిన 100మంది యువకులు, మహిళలు, సూర్యనగర్‌కు చెందిన 50 మంది మేస్త్రీలతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, నవంబర్ 15 : సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలో ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షితులై సుభాష్‌నగర్ కాలనీకి చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు మహిళలు, సూర్యనగర్ కాలనీకి చెందిన 50 మంది మేస్త్రీలు బుధవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు గోపాలకృష్ణ, వెంకటేశ్, పరమేశ్, కళ్యాన్, నరేశ్, వాసు, రామాచారి, భరత్‌కుమార్, గంగాధర్‌రావు, బాలకృష్ణ, వీరరాగవులు, మీరా, వెంకటమ్మ, సత్తెమ్మ, కాలనీవాసులు ఉన్నారు.

- రామంతాపూర్, నవంబర్ 15 : బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిన హబ్సిగూడ డివిజన్‌కు చెందిన మహిళా కార్యకర్తలు ధనలక్ష్మి, భాగ్యరేఖ తోపాటు పలువురు తిరిగి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బేతి స్వప్నారెడ్డి, నందికంటి శివ, సాయిప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలతో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి


## గోపాల్‌రెడ్డి 8వ డివిజన్ అధ్యక్షుడు కాదు..

రామంతాపూర్, నవంబర్ 15 : హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడుగా వనంపల్లి గోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రకటించుకోవడంలో నిజం లేదని 8వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ బీవీచారి స్పష్టం చేశారు. బుధవారం వెంకట్‌రెడ్డినగర్‌లో ఆయన మాట్లాడుతూ.. వనంపల్లి గోపాల్‌రెడ్డి తమ స్వార్థ ం కోసం కాంగ్రెస్‌లో చేరాడన్నారు. సదరు వ్యక్తి ప్రస్తుతం పీర్జాదిగూడలోని సత్యనారాయణపురంలో ఉంటున్నారన్నారు. ఇక్కడ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న దాఖలాలు లేవన్నారు. డివిజన్ అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం సరైన పద్ధతి కాదని, దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో చేరిన కొంత మంది బీఆర్ఎస్‌లో చేరారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు.



8వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బీవీ చారి

## చిలుకానగర్ విశ్వకర్మల మద్దతు ..



చిలుకానగర్ డివిజన్‌లో బుధవారం జరిగిన విశ్వకర్మల సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి జగన్, అశోక్‌చారి, ప్రసాద్‌చారి, బ్రహ్మచారి, లక్ష్మీనారాయణ చారి, నర్సింహచారి, రామరత్నం, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.– *రామంతాపూర్, నవంబర్ 15*